ప్రజల మాట ప్రగతి బాట

ఎల్లారెడ్డి నియోజకవర్గం

## ప్రతి గ్రామంలో అభివృద్ధి.. కేసీఆర్ ఘనత



పోచారం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేందర్

ఎల్లారెడ్డి, నవంబర్ 11: రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రతి గ్రామంలో అభివృద్ధికి నిధులు వస్తున్నాయని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కేసీఆర్ ఘనత అన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ రాజ్యం కొనసాగుతున్నదని, కాంగ్రెస్ అధికారిలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని పేర్కొన్నారు. పోచారం గ్రామంలో లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన భిక్కనూర్ గ్రామస్తులు

ఎల్లారెడ్డి, నవంబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పలువురు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని భిక్కనూర్ గ్రామానికి చెందిన మహిళలు, యువకులు ఎమ్మెల్యేను కలిసి పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే జాజాల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడుముల సత్యం, భిక్కనూరు నాయకుడు నెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్
- గౌరారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు
- నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో సమావేశం



ఆలయంలో పూజలు చేస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

గాంధారి, నవంబర్ 11: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి పనులు ఐదేండ్లలో పూర్తి చేశానని, మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్లారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గాంధారి మండలంలోని గౌరారం హనుమాన్ ఆలయంలో జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆసరా పింఛన్లతోపాటు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, కంటి వెలుగు తదితర ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న గాంధారిలోని రోడ్డు విస్తరణ పనులతోపాటు కామారెడ్డి – బాన్సువాడ ప్రధాన రహదారిపై పొతంగల్ కలాన్ నుంచి చందానాయక్ తండా వరకు రోడ్డు విస్తరణ పనులు, గుడిమేట్ నుంచి కరక్‌వాడి మీదుగా సోమ్లానాయక్‌తండా వరకు రోడ్డు పనులను పూర్తి చేయించినట్లు తెలిపారు. కేసీఆర్ మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని తప్పకుండా అమలు చేస్తారని, బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గాంధారి మండలాధ్యక్షుడు శివాజీరావు, జడ్పీటీసీ శంకర్‌నాయక్, ఎంపీపీ రాధాబలరాం, గాంధారి, గౌరారం, గండివేట్ సర్పంచులు మమ్మాయి సంజీవ్, అంజయ్య, అబ్దుల్ ఫారూక్, ముదెల్లి విండో చైర్మన్ సాయిరాం, ఎంపీటీసీ ఉమరాణీ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు ముకుంద్‌రావు, సీతాయిపల్లి శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, గంగాధర్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలి పరిశీలన

ఎల్లారెడ్డి, నవంబర్ 11: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 15న సీఎం కేసీఆర్ ఎల్లారెడ్డికి వస్తున్నారు. ఇందుకోసం సభా స్థలాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. సోమారిపేట రోడ్డులో ఉన్న సాయినగర్ ప్రాంతాన్ని సభ కోసం ఎంపిక చేశారు. అక్కడ తగిన ఏర్పాట్లు చేయాలని నాయకులను ఆదేశించారు. 2014, 2018 ఎన్నికల సమయంలో కేసీఆర్ బహిరంగ సభను ఇదే ప్రాంతంలో నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. హెలిప్యాడ్‌ను పట్టణంలోని బస్‌డిపో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్, ఎస్సై గణేశ్, ఆర్‌అండ్‌బీ డీఈఈ నారాయణ, ఏఈ శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సోమారిపేటలో సభా స్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

# డిసెంబర్ 5వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**అదనపు కలెక్టర్ చంద్రమోహన్**



ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 11: జిల్లాలో డిసెంబర్ 5వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్లను పూర్తిచేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తేమ 17శాతానికి మించకుండా ధాన్యాన్ని విక్రయించడానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 301 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా లక్షా ఎనిమిది వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ సుమారు రూ.రెండు వందల కోట్లు ఉంటుందని, ఇప్పటి వరకు రైతుల బ్యాంకు ఖాతాల్లో 10కోట్ల రూపాయలను జమ చేశామన్నారు. నాలుగు రోజుల్లో వంద కోట్ల రూపాయలను ఖాతాల్లో వేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం సీఎం ఈనెల 15న రానున్న నేపథ్యంలో ఏర్పాటుచేస్తున్న హెలీప్యాడ్ స్థలం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని తూకం వేసి రైస్‌మిల్లులకు త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట డీసీఎస్‌వో, డీఎంసీఎస్సీ, సివిల్ సప్లయిస్ డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, సీఈవో విశ్వనాథం, ఏఈవో రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తాడ్వాయి, నవంబర్ 11: మండలంలోని సోమారం, బ్రహ్మాజివాడి గ్రామాల్లో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి నర్సింహులు మాట్లాడుతూ.. ఇప్పటికే మండలంలోని క్రిష్ణాజివాడి, బ్రాహ్మణపల్లి, నందివాడ, ఎండ్రియాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించి రైసుమిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు.

## హైదరాబాద్ తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హైదరాబాద్ తరలివెళ్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 11: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు ఎల్లారెడ్డి నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు కంతి పద్మారావు మాట్లాడారు. ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల నుంచి మూడు బస్సుల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు మాదిగలు హైదరాబాద్ తరలి వెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగని సాయిలు, నవీన్, సుధాకర్, సాయిబాబా, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

తాడ్వాయి, నవంబర్ 11: మండలంలోని బ్రహ్మాజివాడి, దేమికలాన్, ఎండ్రియాల్, తాడ్వాయి, బ్రాహ్మణపల్లి, కన్‌కల్, ఎర్రాపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సురేందర్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి, ఎంపీపీ రవి, వైస్ ఎంపీపీ నర్సింహులు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి గోపాల్‌రావు, నాయకులు నర్సారెడ్డి, సాయిరెడ్డి, పౌరాజు, మహిపాల్, రాజిరెడ్డి, నారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పోలీస్ అబ్జర్వర్ ఖయ్యూం




రామారెడ్డిలో ఎల్లారెడ్డి నియోజకవర్గ అబ్జర్వర్ జగదీశ

ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి, నవంబర్ 11: లింగంపేట మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ అబ్జర్వర్ ఎండీ ఖయ్యూం శనివారం పరిశీలించారు. స్థానిక ఎస్సై ప్రభాకర్‌తో కలిసి ఆయన మండలంలోని మోతె, లింగంపేట్, సజ్జన్‌పల్లి, శట్పల్లి సంగారెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడి స్థితిగతులను సమీక్షించారు. వారితోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

రామారెడ్డిలోని పోలింగ్ కేంద్రాలను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకుడు జగదీశ శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన బీఎల్వోలతో మాట్లాడారు. కేంద్రాల వద్ద ఓటర్లకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తహసీల్దార్ రాజు, బీఎల్వోలు లావణ్య, మంజుల, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.